భారతదేశం.. రవాణా వ్యవస్థ

దేశ ఆర్థికాభివృద్ధికి అవస్థాపనా సౌకర్యాలు కీలకం. అవస్థానపన సౌకర్యాల్లో రవాణా వ్యవస్థ అతి ముఖ్యమైంది. అధునిక ఆర్థిక వ్యవ స్థల పురోగతికి రవాణా రంగం వెన్నుముకలా పనిచేస్తుందనటంలో సందేహం లేదు. రవాణా రంగాన్ని ప్రధానంగా మూడు తరగతులుగా విభజించవచ్చు.

- ఉపరితల రవాణా
- సముద్ర రవాణా
- వాయు రవాణా

రహదారులు, రైలు మార్గాలు అంతర్ భూజల రవాణా వ్యవస్థలు ఉప రితల రవాణా కిందకు వస్తాయి. విదేశీ వాణిజ్యానికి సముద్ర రవాణా కీలకం. వ్యయం అధికం కావడం వల్ల, వాయు రవాణా పరిమితం గానే ఉంటుంది. అందుకే దేశ రవాణా వ్యవస్థ ల్లో ఉపరితల రవాణా అత్యధిక ప్రాధాన్యత కలిగింది. భారత్ నిర్మాణ్ పథకంలో భాగంగా మన దేశంలో గత దశాబ్ద కాలం నుంచి ఉపరితల రవాణాపై దష్టిని కేంద్రీకరించారు.

UPSC, APPSCనిర్వహించే పోటీ పరీక్షల్లో రవాణా రంగంపై తరచుగా ప్రశ్నలు అడుగుతున్నారు. పోటీ తీవ్రంగా ఉండటంతో ప్రశ్నల శైలి, పరిధిలో గణనీయంగా మార్పులు చోటు చేసుకుంటున్నా యి. ఉదాహరణకు గత పోటీ పరీక్షలలో భారత దేశంలో మొట్టమొ దటి రైలు మార్గం ఏది? అది ఎప్పుడు ప్రారంభించారు? దాని పొడవు ఎంత? వంటి సాంప్రదాయక ప్రశ్నలు వచ్చేవి. అయితే యిప్పుడు రవాణా అంశం పరిధి విస్తృతం కావటంతో పలు కోణాల్లో ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.

నమూనా ప్రశ్నలు

1. ప్రతిపాదిత స్వర్ణ చతుర్భుజి ఏ నగరాలను కలుపుతుంది?
   ఎ) ఢిల్లీ – ముంబై– బెంగళూరు–చెన్నై
   బి) ఢిల్లీ – ముంబై – చెన్నై – కోల్‌కతా
   సి) ఢిల్లీ – కోల్‌కతా – మధురై – ముంబై
   డి) జమ్ము – కలకత్తా – చెన్నై – ముంబై
2. ప్రతిపాదిత ఉత్తర – దక్షిణ, తూర్పు – పశ్చిమ కారిడార్లు ఎక్కడ కలుస్తాయి?
   ఎ) ఆగ్రా బి) ఇటార్సీ
   సి) ఝాన్సీ డి) శివపూర్
3. ప్రతిపాదిత తూర్పు – పశ్చిమ కారిడార్ ఏ నగరాలను కలుపుతుంది?
   ఎ) అహ్మదాబాద్ – గౌహతి
   బి) పోర్‌బందర్ – ఇంఫాల్
   సి) రాజ్‌కోట్ – ఇటానగర్
   డి) పోర్‌బందర్ – సిల్చేర్
4. భారతదేశపు మొత్తం రోడ్డు మార్గాల పొడవులో జాతీయ రహదారుల వాటా సుమారు ఎంత శాతం?
   ఎ) 2 బి) 5
   సి) 8 డి) 20
5. ప్రస్తుతం భారతదేశపు రైలు మార్గాల వ్యవస్థను ఎన్ని జోన్లుగా విభజించారు?
   ఎ) 12 బి) 14 సి) 16 డి) 17
6. మన దేశంలో జాతీయ రహదారులు మొత్తం రోడ్డు రవాణాలో ఎంత శాతం భారాన్ని మోస్తున్నాయి?
   ఎ) 30 బి) 40
   సి) 50 డి) 60
7. భారతీయ రైలు వ్యవస్థకు చెందిన రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ ఎక్కడ ఉంది?
   ఎ) వడోదర బి) ఢిల్లీ
   సి) లక్నో డి) కాన్పూర్
8. భారతదేశంలో ప్రైవేట్ రంగంలో రైలింజన్ల తయారీ కర్మాగారం ఎక్కడ ఉంది?
   ఎ) వారణాసి బి) చిత్తరంజన్
   సి) కలకత్తా డి) జంషెడ్‌పూర్
9. నాగపూర్ ప్రణాళిక దేనికి సంబంధించింది?
   ఎ) రోడ్డు మార్గాలు బి) రైలు మార్గాలు
   సి) విమాన మార్గాలు డి) జల మార్గాలు
10. రవాణా పరిమాణం దృష్ట్యా భారతదేశంలో అతి పెద్ద నౌకాశ్రయం ఏది?
    ఎ) ముంబై బి) JNPT
    సి) విశాఖపట్నం డి) చెన్నై
11. భారతదేశంలో అతి పెద్ద కంటెయినర్ పోర్ట్ ఏది?
    ఎ) ముంబై బి) JNPT
    సి) చెన్నై డి) కాండ్ల
12. రవాణాకు ప్రత్యేకంగా ఉద్దేశించి యిటీవల ప్రతిపాదించిన ఈఱఇ రైలు మార్గం తూర్పు విభాగం ఏ పట్టణాలను కలుపుతుంది?
    ఎ) లూధియానా – సోనాగఢ్
    బి) లూధియానా – ఢిల్లీ
    సి) ఢిల్లీ – అమృతసర్
    డి) ఢిల్లీ – కోల్‌కతా
13. కుంబర్‌జువా కాలువ ఏ రాష్ట్రంలో ప్రధాన జలమార్గం?
    ఎ) మహారాష్ట్ర బి) గోవా
    సి) గుజరాత్ డి) కేరళ
14. నౌకాయానానికి అనువైన జలమార్గాల పొడవు అత్యధికంగా ఉన్న రాష్ట్రం?

ఎ) ఉత్తరప్రదేశ్ బి) పశ్చిమబెంగాల్
సి) ఆంధ్రప్రదేశ్ డి) కేరళ

15.భారతదేశంలో రైలు మార్గాల సాంద్రత (కి.మీ./1000 చ.కి.మీ.) అత్యధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పంజాబ్ బి) పశ్చిమ బెంగాల్
సి) బీహార్ డి) తమిళనాడు

16.భారతదేశంలో రోడ్డు మార్గాల సాంద్రత అత్యధికంగా ఉన్న రాష్ట్రమేది?
ఎ) కేరళ బి) పంజాబ్
సి) గోవా డి) మహారాష్ట్ర

17.మనదేశంలోని ఏ ప్రధాన రేవు పట్టణం తీవ్ర పూడిక సమస్యను ఎదుర్కొంటుంది?
ఎ) హాల్దియా బి) కోల్‌కతా
సి) కాండ్లా డి) ముంబై

18.భారతదేశంలో అతి పెద్ద **LNG** టెర్మినల్ ఏ రేవు పట్టణంలో స్థాపించారు?
ఎ) ట్యుటికార్న్ బి) పారదీప్
సి) హల్దియా డి) JNPT

19.భారతదేశంలో అతి పెద్ద రేవు పట్టణమైన 'జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్' ఎక్కడ ఉంది?
ఎ) సాల్సేట్ బి) సాల్ట్ లేక్
సి) ఎన్నూర్ డి) నావాషేవా

20.భారతదేశానికి ముఖద్వారంగా (గేట్ వే ఆఫ్ ఇండియా) పిలిచే రేవు పట్టణం?
ఎ) ముంబయి బి) జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్
సి) కొచ్చిన్ డి) చెన్నై

21. దేశ విభజన వల్ల కరాచీ రేవు పట్టణం పాకిస్తాన్‌కు వెళ్ళడం తో జరిగిన నష్టాన్ని పూడ్చటానికి స్వాతంత్ర్యానంతరం అభివృద్ధి చేసిన ప్రధాన రేవు పట్టణం?
ఎ) కొచ్చిన్ బి) మార్మగావ్
సి) సూరత్ డి) కాండ్లా

22.కిందివాటిలో రేవు పట్టణం కానిది?
1) కాండ్ల 2) సూరత్
3) కొచ్చిన్ 4) న్యూ మంగుళూర్
ఎ) 1, 2 బి) 2 మాత్రమే
సి) 2, 4 డి) పైవేవీకావు

23.ప్రతిపాదిత సేతు సముద్రం కాలువ వేటిని అనుసంధానిస్తుంది?
ఎ) పాక్ జలసంది – బంగాళాఖాతం
బి) మన్నార్ సింధుశాఖ – బంగాళాఖాతం
సి) పాక్ జలసంది – అరేబియా సముద్రం
డి) పాక్ జలసంది – మన్నార్ సింధుశాఖ

24.ప్రతిపాదిత సేతు సముద్రం కాలువ ఏ ప్రాంతం గుండా వెళ్తుంది?
ఎ) రామేశ్వరం బి) తలైమన్నార్ దీవి
సి) ధనుష్కోటి డి) ఆడమ్స్ బ్రిడ్జ్

25.భారతదేశంలో జాతీయ రహదారుల పొడవు గరిష్టంగా ఉన్న రాష్ట్రం?
ఎ) ఉత్తర ప్రదేశ్ బి) రాజస్థాన్
సి) మధ్య ప్రదేశ్ డి) మహారాష్ట్ర

26.కింది వాటిలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయమేది?
ఎ) అమృతసర్ బి) కొచ్చిన్
సి) దేవనహళ్లి డి) హాసన్

27.ఉత్తర దక్షిణ కారిడార్ లో భాగమైన ప్రధాన జాతీయ రహదారేది?
ఎ) NH 5 బి) NH 9 సి) NH 7 డి) NH 2

28.జాతీయ జలమార్గాలుగా ప్రకటించడానికి కావాల్సిన కనీస వెడల్పు ఎంత?
ఎ) 45 మీటర్లు బి) 50 మీటర్లు
సి) 250 మీటర్లు డి) 500 మీటర్లు

29.జాతీయ జల మార్గంగా ప్రకటించే చంపకారా కాలువ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) తమిళనాడు బి) కేరళ
సి) మహారాష్ట్ర డి) గుజరాత్

30.ప్రధాన రేవు పట్టణాల నిర్వహణ బాధ్యతను ఎవరు చూస్తారు?
ఎ) కేంద్ర ప్రభుత్వం బి) రాష్ట్ర ప్రభుత్వం
సి) ఉమ్మడి యజమాన్యం డి) పైవేవీకావు

31.భారతదేశ రేవు పట్టణాల ద్వారా రవాణ చేసే వస్తువులు?
ఎ) ముడిఖనిజాలు
బి) బొగ్గు
సి) పెట్రోలియం ఉత్పత్తులు
డి) వస్త్ర సంబంధ ఉత్పత్తులు

32.ఇందిరా గాంధీ రాష్ట్రీయ ఉడాన్ అకాడెమీ ఎక్కడ ఉంది?
ఎ) ఢిల్లీ బి) ఫురాసత్ గంజ్
సి) ఘజియాబాద్ డి) అంబాలా

33.ప్రస్తుతం ఛత్రపతి శివాజీ రైల్వే స్టేషన్‌గా పిలిచే ముంబై ప్రధాన రైల్వే స్టేషన్ పేరు?
ఎ) ఇండియా గేట్ స్టేషన్
బి) చర్చ్ గేట్ స్టేషన్
సి) దాదార్ స్టేషన్
డి) విక్టోరియా టెర్మినల్ స్టేషన్

34.భారతీయ రైలు మార్గాలను ఎంత శాతం విద్యుద్దీకరణ చేసారు?
ఎ) 25 బి) 35 సి) 45 డి) 55

35.సూయాజ్ – కొలంబో అంతర్జాతీయ మార్గానికి సమీపంలో ఉన్న రేవు పట్టణం?
ఎ) ముంబై బి) మార్మగాల్
సి) చెన్నై డి) కొచ్చిన్

36.భారతదేశంలో మొట్ట మొదటి రైలు మార్గం?
ఎ) థానే – పూణే బి) ముంబై – థానే

సి) ముంబై – పూణే డి) ముంబై – కొల్హాపూర్

37. బ్రాడ్‌గేజ్ రైలు మార్గాల్లో పట్టాల మధ్య నిడివి ఎంత?

ఎ) 1.1 మీ. బి) 1.6 మీ.

సి) 1.67 మీ. డి) 1.9 మీ.

38. ఈశాన్య సరిహద్దు రైల్వే జోను ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

ఎ) ధుబ్రి బి) దిస్పూర్

సి) ఇటానగర్ డి) మాలేగావ్

సమాధానాలు

1 బి	2 సి	3 డి	4 ఎ
5 సి	6 బి	7 సి	8 డి
9 ఎ	10 సి	11 బి	12 ఎ
13 బి	14 ఎ	15 ఎ	16 సి
17 బి	18 ఎ	19 డి	20 ఎ
21 డి	22 బి	23 డి	24 డి
25 ఎ	26 సి	27 సి	28 ఎ
29 బి	30 ఎ	31 సి	32 బి
33 డి	34 ఎ	35 డి	36 బి
37 సి	38 డి		

రహదారుల వ్యవస్థ

ప్రపంచంలో అతి పెద్ద రహదారి వ్యవస్థ కలిగి ఉన్న దేశాల్లో భారత్ ఒకటి. మన దేశంలో సుమారు 3.35 మిలియన్ కిలోమీటర్ల పొడవున రహదారి వ్యవస్థ విస్తరించి ఉంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలను కలపడం ద్వారా రహదారులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నాయి. రైలు మార్గాలతో పోలిస్తే.. రహదారుల నిర్మాణ, నిర్వహణ వ్యయం తక్కువ. వీటి ద్వారా అన్ని ప్రాంతాలకు ప్రయాణీకులు, వస్తువుల రవాణా సులభంగా జరుగుతుంది. గత రెండు దశాబ్దాలుగా రహదారులపై రద్దీ విపరీతంగా పెరుగుతోంది. వాహనాల రద్దీలో సగటున ఏడాదికి 10 శాతం వృద్ధి నమోదవుతుంది. మన దేశంలో రహదారి వ్యవస్థను ప్రధానంగా నాలుగు తరగతులుగా విభజించవచ్చు. అవి.. 1. జాతీయ రహదారులు 2. రాష్ట్ర రహదారులు 3. జిల్లా రహదారులు 4. గ్రామీణ రహదారులు

జాతీయ రహదారులు:

దేశంలో సుమారు 66,600 కి.మీ. పొడవున జాతీయ రహదారులు విస్తరించి ఉన్నాయి. అయినప్పటికీ మొత్తం రహదారి వ్యవస్థలో ఇవి కేవలం 2 శాతాన్ని మాత్రమే ఆక్రమిస్తున్నాయి. కానీ దీనికి భిన్నంగా మొత్తం రద్దీలో సుమారుగా 40 శాతం భారాన్ని జాతీయ రహదారులే భరిస్తున్నాయి. అందుకే వీటిని మన రహదారి వ్యవస్థకు వెన్నెముకగా భావించవచ్చు. పెరుగుతున్న వాహనాల సంఖ్య, విస్తరణపై తగిన దృష్టిపెట్టకపోవడంతో జాతీయ రహదారులు ఇరుకుగా మారుతున్నాయి. దీంతో రద్దీ విపరీతంగా పెరగడంతోపాటు రవాణా వ్యయం కూడా అధికమవుతోంది. ఈ నేపథ్యంలో 'జాతీయ రహదారుల అభివృద్ధి పథకం(ఎన్‌హెచ్‌డీపీ)'ని ప్రవేశపెట్టారు. ఈ పథకం మొదటి దశలో భాగంగా నాలుగు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలను కలిపే 'స్వర్ణ చతుర్భుజి' పథకాన్ని చేపట్టారు. రెండో దశలో 'ఉత్తర-దక్షిణ కారిడార్'ను 'తూర్పు-పశ్చిమ కారిడార్'తో అనుసంధానించే పథకాన్ని అమలు చేస్తున్నారు. దీని కింద ఎంపిక చేసిన ప్రాంతాల్లో జాతీయ రహదార్లను కనీసం నాలుగు లేన్ల మేర విస్తరిస్తున్నారు. రైల్వేక్రాసింగ్‌లు లేకుండా ఓవర్ లేదా అండర్ బ్రిడ్జిల నిర్మాణాన్ని చేపడుతున్నారు. అంతేకాకుండా జాతీయ రహదారుల వెంబడి ఇంధన, మంచినీరు, ఆహార సదుపాయాలు వంటి వసతులను కల్పిస్తున్నారు. ప్రమాదాల రేటును తగ్గించే ఉద్దేశంతో వివిధ చర్యలు తీసుకుంటున్నారు. ఎన్‌హెచ్‌డీపీ మూడోదశ కింద 10,000 కిలోమీటర్ల జాతీయ రహదార్లను నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. దీంతోపాటే ఈశాన్య భారతదేశంలో త్వరితగతిన రహదారుల అభివృద్ధి కోసం ఎస్‌ఏఆర్‌డీ-ఎన్‌ఈ పథకాన్ని కూడా అమలుచేస్తున్నారు.

ఎన్‌హెచ్‌డీపీ నాలుగో దశ కింద 20,000 కి.మీ. పొడవున జాతీయ రహదారులను రెండు లేన్లుగా విస్తరిస్తారు. ఐదో దశ కింద స్వర్ణ చతుర్భుజిని 6 లేన్లుగా విస్తరిస్తారు. ఏడో దశ కింద జాతీయ రహదారి



వ్యవస్థను పటిష్టం చేసేందుకు రింగ్ రోడ్లు, బైపాస్‌లు, సర్వీస్ రోడ్లు, గ్రేడ్ సెపరేటర్లను నిర్మిస్తారు.

దేశంలో వ్యూహాత్మకంగా కీలకమైన ఉత్తర, ఈశాన్య ప్రాంతాల్లోని సరిహద్దుల వద్ద రహదారుల అభివృద్ధి కోసం 1960వ సంవత్సరంలో సరిహద్దు రహదారుల సంస్థ(బీఆర్‌ఓ-బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్)ను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ఇప్పటివరకు సరిహద్దు ప్రాంతాల్లో 32,000 కి.మీ. మేర రహదార్లను నిర్మించింది. జోజిల్లా-కార్గిల్, మనాలి-లే రహదార్లను దుర్గమ ప్రాంతాల్లో బీఆర్‌ఓ నిర్మించింది. జాతీయ రహదార్లు ప్రధానంగా మెట్రోపాలిటన్ నగరాలు, రాష్ట్ర రాజధానులు, రేవులు, గనుల కేంద్రాలు, పారిశ్రామిక పట్టణాలను కలుపుతాయి.

రాష్ట్ర రహదారులు:

రాష్ట్ర రహదారులు ఆయా రాష్ట్రాల్లోని జిల్లా కేంద్రాలు, వాణిజ్య పట్టణాలు, మార్కెట్ పట్టణాలను అనుసంధానిస్తాయి. వీటిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించి నిర్వహిస్తాయి. అయితే కేంద్రం కూడా కేంద్ర రహదారి నిధి (సీఆర్‌ఎఫ్)ద్వారా ఈ రహదారుల నిర్మాణం, నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులను కేటాయిస్తుంది. జిల్లా రహదారులు.. ఆయా జిల్లాలోని పట్టణాలు, వ్యవసాయ మార్కెట్ కేంద్రాలు, మార్కెట్ గ్రామాలు, సంత గ్రామాలు, కూడలి గ్రామాలతో కలుపుతాయి. వ్యవసాయ, అనుబంధ ఉత్పత్తులు, ఉత్పాదకాల రవాణాకు సంబంధించి జిల్లా రహదారులు కీలకం. వీటి నిర్మాణ, నిర్వహణ బాధ్యతలను జిల్లా పరిషత్ లేదా జిల్లా పంచాయతీలు పర్యవేక్షిస్తాయి. గ్రామాలను కలిపే గ్రామీణ రహదార్లు కచ్చారోడ్ల తరగతి కిందకు వస్తాయి. పంజాబ్, హర్యానా, తమిళనాడు, మహారాష్ట్రల్లో గ్రామీణ రహదారులు పటిష్టంగా ఉండటం వల్లనే అక్కడ గ్రామీణాభివృద్ధి సాధ్యమైంది. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 'ప్రధానమంత్రి గ్రామీణ రహదారి పథకం' అమలు చేస్తున్నారు.

ప్రపంచీకరణ, సరళీకృత ఆర్థిక విధానాల నేపథ్యంలో దేశంలో రహదారుల అభివృద్ధిలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభు

త్వం పలు చర్యలను చేపట్టింది. అవి..

- రహదారి రంగాన్ని పరిశ్రమగా ప్రకటించడం.
- రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు 40 శాతం వరకు కేపిటల్ సబ్సిడీలను అందించడం
- మొదటి 20 ఏళ్లలో ఏదేని ఒక వరుస 10 సంవత్సరాలకు 100 శాతం పన్ను మినహాయింపు.
- నిర్మాణ పూర్వ దశలో భూమికి సంబంధించిన అన్ని వ్యయాలను ప్రభుత్వమే భరిస్తుంది.
- 100 శాతం వరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించడం.
- ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్ విధానాలను సరళీకృతం చేయడం.
- నిర్మాణ వ్యయాన్ని భరించిన సంస్థలకు.. రహదారి సుంకం విధించి, తామే వసూలు చేసుకునే అధికారాన్ని కల్పించడం

నమూనా ప్రశ్నలు

1. మన దేశంలో జాతీయ రహదారులను నిర్మించి, నిర్వహిస్తున్న సంస్థ?
   ఎ) ఎన్‌హెచ్ఓ బి) ఎన్‌హెచ్ఏఐ
   సి) ఎన్‌హెచ్ఓఐ డి) ఎన్‌హెచ్‌బీఐ
2. ఆంధ్రప్రదేశ్ మీదుగా వెళుతున్న ఏ జాతీయ రహదారి స్వర్ణచతుర్భుజిలో భాగం?
   ఎ) ఎన్‌హెచ్-4 బి) ఎన్‌హెచ్-46
   సి) ఎన్‌హెచ్-5 డి) ఎన్‌హెచ్-7
3. ఆంధ్రప్రదేశ్ మీదుగా వెళ్లే ఏడో నెంబరు జాతీయ రహదారి ఏ ఎన్‌హెచ్‌డీపీ పథకంలో భాగం?
   ఎ) ఉత్తర-దక్షిణ కారిడార్
   బి) తూర్పు-పశ్చిమ కారిడార్
   సి) స్వర్ణచతుర్భుజి డి) పైవేవీ కాదు
4. తూర్పు-పశ్చిమ కారిడార్‌ను కలిపే రెండు పట్టణాలు?
   ఎ) పోర్‌బందర్-కోల్‌కతా బి) పోర్‌బందర్- గౌహతి
   సి) పాలంపూర్-సిల్చేర్ డి) పోర్‌బందర్- సిల్చేర్
5. మొత్తం రహదారి వ్యవస్థలో జాతీయ రహదారుల వాటా ఎంత శాతం?
   ఎ) 1 బి) 2 సి) 5 డి) 10
6. ఉత్తర-దక్షిణ కారిడార్‌లో భాగం కాని పట్టణాలు?
   1) అంబాలా 2) హైదరాబాద్
   3) బెంగళూరు 4) కొచ్చిన్
   ఎ) 1, 2 బి) 2, 3
   సి) 4 మాత్రమే డి) పైవేవీ కాదు
7. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) ఏ జాతీయ రహదారి నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తోంది?
   ఎ) ఢిల్లీ-మనాలి బి) గౌహతి - ఇటానగర్
   సి) జైపూర్- జైసల్మేర్ డి) పఠాన్‌కోట్- జమ్ము- శ్రీనగర్
8. స్వర్ణచతుర్భుజి, ఉత్తర దక్షిణ కారిడార్‌ల పథకాలకు ఉమ్మడిగా ఉన్న జాతీయ రహదారి?
   ఎ) ఒకటి బి) రెండో
   సి) నాలుగో డి) ఐదో
9. ఉత్తర- దక్షిణ, తూర్పు-పశ్చిమ కారిడార్‌లు ఖండించుకునే ప్రాంతం?
   ఎ) గ్వాలియర్ బి) ఉదయ్‌పూర్
   సి) శివపురి డి) ఝాన్సీ
10. ఉత్తర- దక్షిణ కారిడార్‌లో భాగమైన ఏ ప్రధాన జాతీయ రహదారి ఆంధ్రప్రదేశ్ గుండా వెళుతుంది?
    ఎ) ఐదో నెంబర్ బి) ఏడో నెంబర్
    సి) తొమ్మిదో నెంబర్ డి) నాలుగో నెంబర్
11. భారతదేశంలో మొత్తం 3.3 మిలియన్ కి. మీ, రహదారి వ్యవస్థలో ఎంత శాతం సర్ఫేస్‌డ్ తరగతికి చెందుతుంది?
    ఎ) 30 బి) 40 సి) 50 డి) 60
12. పొడవు పరంగా అత్యధిక జాతీయ రహదార్లను కలిగి ఉన్న రాష్ట్రం?
    ఎ) రాజస్థాన్ బి) మహారాష్ట్ర
    సి) మధ్యప్రదేశ్ డి) ఉత్తరప్రదేశ్
13. ఆంధ్రప్రదేశ్‌లో పొడవైన జాతీయ రహదారి?
    ఎ) తడ-ఇచ్ఛాపురం బి) ఆదిలాబాద్- పెనుకొండ
    సి) జహీరాబాద్-మచిలీపట్నం
    డి) కర్నూలు-చిత్తూరు
14. ఆంధ్రప్రదేశ్ గుండా వెళ్లని జాతీయ రహదారి?
    1) ఎన్‌హెచ్ 16 2) ఎన్‌హెచ్ 202
    3) ఎన్‌హెచ్ 221 4) ఎన్‌హెచ్ 214
    ఎ) 1,2 బి) 2,3
    సి) 3,4 డి) పైవేవీకావు
15. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప పొడవైన జాతీయ రహదారి?
    ఎ)ఎన్‌హెచ్ 222 బి)ఎన్‌హెచ్ 221
    సి)ఎన్‌హెచ్ 219 డి)ఎన్‌హెచ్ 214
16. భారతదేశంలో గుర్తించిన మొత్తం జాతీయ రహదారుల సంఖ్య?
    ఎ) 222 బి) 224 సి) 226 డి) 228
17. భారతదేశంలో అత్యధిక పొడవున్న జాతీయ రహదారి?
    ఎ) వారణాసి-కన్యాకుమారి బి) హజీరా- కోల్‌కతా
    సి) బాహర్‌గోరా-చెన్నై డి) థానే-చెన్నై
18. ఒకటో నెంబర్ జాతీయ రహదారి ఏ నగరాలను కలుపుతుంది?
    ఎ) జలంధర్-ఊరి బి) ఢిల్లీ-కోల్‌కతా
    సి) ఢిల్లీ- అమృతసర్ డి) బటాటే-ఖానాబల్
19. భారతదేశంలో రహదారి సాంద్రత అత్యధికంగా ఉన్న రాష్ట్రం?
    ఎ) కేరళ బి) గోవా
    సి) పంజాబ్ డి) మహారాష్ట్ర
20. భారతదేశంలో రహదారుల అభివృద్ధిని ఉద్దేశించి ప్రవేశపెట్టిన

ప్రధాన పథకం?

ఎ) అలహాబాద్ ప్రణాళిక　　బి) హైదరాబాద్ ప్రణాళిక

సి) నాగ్‌పూర్ ప్రణాళిక　　డి) ఢిల్లీ ప్రణాళిక

21.జతపరచండి?

అ) వారణాసి-కన్యాకుమారి　　1) ఎన్‌హెచ్15

ఆ) థానే-చెన్నై　　2) ఎన్‌హెచ్ 4

ఇ) బాహర్‌గోరా-చెన్నై　　3) ఎన్‌హెచ్ 7

ఈ) పఠాన్‌కోట్-జై సల్మేర్　　4) ఎన్‌హెచ్ 5

ఎ) 2　4　3　1

బి) 3　2　1　4

సి) 3　4　2　1

డి) 3　2　4　1

22.అండమాన్ నికోబార్ దీవుల్లోని జాతీయ రహదారి?

ఎ)అండమాన్ ట్రంక్ రోడ్‌ఎన్‌హెచ్ 220

బి)అండమాన్ ట్రంక్ రోడ్‌ఎన్‌హెచ్ 223

సి) నికోబార్ ట్రంక్‌రోడ్ ఎన్‌హెచ్ 200

డి) నికోబార్‌ట్రంక్‌రోడ్‌ఎన్‌హెచ్ 223

23.ఏ ప్రాంతాలను కలుపుతూ ఎక్స్‌ప్రెస్ హైవేలను నిర్మిస్తున్నారు?

ఎ) హైదరాబాద్-విజయవాడ　　బి) ఢిల్లీ-ఛండీగఢ్

సి) ఢిల్లీ-గ్వాలియర్　　డి) ముంబై-పుణే

24.విజయవాడ-హైదరాబాద్ నగరాలను కలిపే జాతీయరహదారి?

ఎ) ఎన్‌హెచ్ 5　　బి) ఎన్‌హెచ్ 7

సి) ఎన్‌హెచ్ 9　　డి) ఎన్‌హెచ్ 4

సమాధానాలు


1	బి	2	సి	3	ఎ	4	డి
5	బి	6	డి	7	డి	8	బి
9	డి	10	బి	11	సి	12	డి
13	ఎ	14	డి	15	ఎ	16	డి
17	ఎ	18	సి	19	బి	20	సి
21	డి	22	బి	23	డి	24	సి

సేతుసముద్రం.. ప్రధాన ప్రయోజనం?

భారత రైల్వే వ్యవస్థ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద వ్యవస్థ. ప్రయాణికులు, వస్తువుల రవాణాకు రైల్వేలు చాలా అనుకూలమైనవి. దేశంలో మొదటి రైలు మార్గాన్ని 1853లో ముంబై-థానేలను కలుపుతూ నిర్మించారు. 1854లో కలకత్తా-రాణిగంజ్, 1856లో చెన్నై-ఆర్కోణంలను కలుపుతూ రైలు మార్గాలను నిర్మించడంతో దేశంలో రైలు రవాణా వ్యవస్థకు బలమైన పునాది పడింది. స్వాతంత్ర్యం వచ్చే నాటికి బ్రాడ్‌గేజ్‌తో పాటు మీటర్‌గేజ్, నారోగేజ్, లిప్ట్‌గేజ్‌ల కింద కూడా రైలుమార్గాలు నిర్మించారు. స్వాతంత్ర్యానంతరం 'యూనిగేజ్' పథకం కింద మొత్తం రైలు మార్గాలను బ్రాడ్‌గేజ్ కిందకు మారుస్తున్నారు. అదేవిధంగా పర్యావరణానికి హాని కలిగించే ఆవిరి యంత్రాల స్థానంలో సమర్థమైన ఆవిరి యంత్రాలు, విద్యుత్ ఇంజన్లను ప్రవేశపెడుతున్నారు.

రైలు మార్గాల సాంద్రత దేశమంతటా ఒకేవిధంగా లేదు. ఉత్తర మహా మైదాన ప్రాంతాలలో ఇది గరిష్టంగా ఉంది. ఈశాన్య భారత దేశం, హిమాలయ ప్రాంతాలు, మధ్య భారతదేశంలో రైలు మార్గాల సాంద్రత చాలా తక్కువగా ఉంది. దేశంలో రైలు రవాణా వ్యవస్థను రైల్వే బోర్డు నిర్వహిస్తోంది. ఈ సంస్థ రైల్వే మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తుంది. దేశంలో రైలు మార్గాలను 16 జోన్లుగా విభజించారు. జోన్లను తిరిగి డివిజన్లుగా విభజించారు.

రైల్వే జోను	ప్రధాన కార్యాలయం	స్థాపించిన తేది
• దక్షిణ	చెన్నై	14.04.1951
• మధ్య	ముంబై(సీఎస్‌టీ)	05.11.1951
• పశ్చిమ	ముంబై(చర్చిగేటు)	05.11.1951
• ఉత్తర	న్యూఢిల్లీ	14.04.1952
• ఈశాన్య	గోరఖ్‌పూర్	14.04.1952
• ఆగ్నేయ	కోల్‌కతా	01.08.1955
• తూర్పు	కోల్‌కతా	01.08.1955
• ఈశాన్య సరిహద్దు	మాలేగావ్ (గౌహతి)	15.01.1958
• దక్షిణ మధ్య	సికింద్రాబాద్	02.10.1966
• తూర్పు మధ్య	హాజీపూర్	01.10.2002
• వాయవ్య	జైపూర్	01.10.2002
• తూర్పు తీరం	భువనేశ్వర్	01.04.2003
• ఉత్తర మధ్య	అలహాబాద్	01.04.2003
• ఆగ్నేయ మధ్య	బిలాస్‌పూర్	01.04.2003
• నైరుతి	హుబ్లి	01.04.2003
• పశ్చిమ మధ్య	జబల్‌పూర్	01.04.2003



జల రవాణా ప్రధానంగా సముద్రం, నదులు, కాలువల ద్వారా జరుగుతుంది. అన్ని రవాణా వ్యవస్థల్లో జలరవాణా చవకైనది. విదేశీ వాణిజ్యం ప్రధానంగా సముద్రం మీద ఓడల ద్వారా జరుగుతుంది. రేవు పట్టణాలు విదేశీ వాణిజ్యంలో ప్రధానపాత్రను పోషిస్తాయి. సుమారుగా 7517 కి.మీ. పొడవైన తీరరేఖ వెంబడి 14 ప్రధాన రేవు పట్టణాలు, 187 చిన్న, మధ్యతరహా రేవు పట్టణాలు అభివృద్ధి చెందాయి. రేవు పట్టణాలను పృష్ఠభూమితో అనుసంధానం చేస్తూ రోడ్డు, రైలు మార్గాలు నిర్మించిన ప్రాంతాలు ఆర్థికంగా బాగా అభివృద్ధి చెంది సమగ్ర ప్రాంతీయాభివృద్ధి సాధ్యమైంది. ప్రధాన రేవు పట్టణాలను కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని పోర్ట్ ట్రస్టులు నిర్వహిస్తున్నాయి. చిన్న, మధ్య తరహా రేవు పట్టణాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తాయి. రేవు పట్టణాల ద్వారా తీరప్రాంత రవాణా కూడా జరుగుతోంది. తూర్పు -పశ్చిమ తీరాలను కలుపుతూ జరిగే తీర రవాణా దూరాన్ని తగ్గించడానికి సేతు సముద్రం కాలువను ప్రతిపాదించారు. భారతదేశంలో ఖండ భాగం మీద సుమారుగా 14,500 కి.మీ. పొడవులో నౌకాయానానికి వీలైన జలమార్గాలున్నాయి. ఇవి నదులు, కాలువలు, సరస్సులు, క్రీక్‌లు, బ్యాక్ వాటర్ మండలాల రూపంలో ఉన్నాయి. సాలీనా సుమారు 44 మిలియన్ టన్నుల వస్తువుల రవాణా ఈ జలమార్గాల ద్వారా జరుగుతోంది. స్వాతంత్ర్యానికి పూర్వం జలమార్గాలు ప్రధాన రవాణా మార్గాలుగా ఉండేవి. రోడ్డు, రైలు మార్గాల నుంచి తీవ్రమైన పోటీ వల్ల క్రమంగా జలమార్గాలు ప్రాధాన్యతను కోల్పోయాయి. జల మార్గాలను అభివృద్ధి చేయడానికి 1986లో ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యూఏఐ) సంస్థను స్థాపించారు. నేషనల్ హైవేల మాదిరిగా కొన్ని ప్రధాన జల మార్గాలను జాతీయ జల మార్గాలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఐడబ్ల్యూఏఐ ప్రధాన కార్యాలయం నోయిడాలో ఉంది. గౌహతి, కొచ్చిన్, కోల్‌కతా, పాట్నాలలో ప్రాంతీయ కార్యాలయాలను స్థాపించారు. జల రవాణా ప్రధానంగా కింది సమస్యలను ఎదుర్కొంటోంది.

- నదులు, కాలువల నీటి పరిమాణాల్లో చాలా హెచ్చు తగ్గులు.
- నదుల మీద జలపాతాలు, రాపిడ్‌లు, కేటరాక్టులు
- నదులు తమ మార్గాలను మార్చుకోవడం
- నదులు, కాలువల్లో పూడిక

- నదుల నుంచి పెద్ద మొత్తాలలో నీటిని సేద్యానికి మళ్లించడం
- జల మార్గాల వెంబడి జెట్టీలు, బెర్త్‌లు, రేవులను సరిగా నిర్వహించకపోవడం, నిర్మించకపోవడం.
- ప్రధాన నదీ మార్గాల వెంబడి సమాంతరంగా జాతీయ రహదారులను, ప్రధాన రైలు మార్గాలను నిర్మించడం.

నమూనా ప్రశ్నలు

1. భారతదేశంలో రైలు మార్గాల సాంద్రత అత్యధికంగా ఉన్న రాష్ట్రం?
   ఎ) మహారాష్ట్ర బి) తమిళనాడు
   సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్
2. ఉత్తర భారత మైదానాల్లో రైలు మార్గాల సాంద్రత గరిష్టంగా ఉండటానికి కారణం?
   1) అనువైన నైసర్గిక స్వరూపం
   2) అధిక జనసాంద్రత
   3) అధిక స్థాయిలో నగరీకరణం
   ఎ) 1, 2 బి) 2, 3
   సి) 1 మాత్రమే డి) పైవన్నీ
3. బ్రాడ్‌గ్రేజ్‌లోని రెండు రైలు పట్టాల మధ్య దూరం ఎంత?
   ఎ) 1.5 మీటర్లు బి) 1.6 మీటర్లు
   సి) 1.67 మీటర్లు డి) 1.676 మీటర్లు
4. ఇప్పటి వరకు విద్యుదీకరణ పూర్తయిన రైలు మార్గాల శాతం?
   ఎ) 10 శాతం బి) 20 శాతం
   సి) 25 శాతం డి) 40 శాతం
5. డీజిల్ లోకోవర్క్స్ ఎక్కడ స్థాపించారు?
   ఎ) చిత్తరంజన్ బి) జంషెడ్‌పూర్
   సి) వారణాసి డి) ఢిల్లీ
6. రైల్వేల ఆదాయంలో వస్తువుల రవాణా వాటా సుమారు ఎంత?
   ఎ) 60 శాతం బి) 80 శాతం
   సి) 90 శాతం డి) 95 శాతం
7. రైలు మార్గాల ద్వారా రవాణా చేసే ప్రధాన వస్తువు?
   ఎ) సిమెంట్ బి) బొగ్గు
   సి) ఆహార ధాన్యాలు డి) చమురు పెట్రోలియం
8. కొత్తగా నిర్మించ తలపెట్టిన డెడికేటెడ్ ఫ్రీట్ కారిడార్ (DFC) తూర్పుశాఖ వేటిని కలుపుతుంది?
   ఎ) లూధియానా–ఢిల్లీ బి) ఢిల్లీ–పాట్నా
   సి) లూధియానా–సోనాగడ్
   డి) పాట్నా–కోల్‌కతా
9. కొత్తగా నిర్మించ తలపెట్టిన డెడికేటెడ్‌ఫ్రీట్ కారిడార్ (DFC) పశ్చిమ శాఖ మొదటి దశలో ఏ ప్రాంతాలను కలుపుతుంది?
   ఎ) ముంబై–ఢిల్లీ బి) జేఎన్‌పీటీ –దాద్రి
   సి) ముంబై–జైపూర్ డి)పుణే– ఢిల్లీ
10. రైల్వే భద్రతను సూచించే ప్రతి మిలియన్ ట్రెయిన్ కిలోమీటర్లకు ప్రమాదాల సంఖ్య సూచిక భారతదేశంలో ఎంత?
    ఎ) 0.5 బి) 0.4 సి) 0.3 డి) 0.1
11. భారతదేశంలో మొత్తం రైలుమార్గాల పొడవులో బ్రాడ్‌గేజ్ లైన్ల వాటా సుమారు ఎంత?
    ఎ) 50 శాతం బి) 60 శాతం
    సి) 70 శాతం డి) 80 శాతం
12. రైలు పెట్టెల కర్మాగారం లేని ప్రాంతం?
    1) పెరంబదూరు 2) కపుర్తాల
    3) రాంచీ 4) జంషెడ్ పూర్
    ఎ) 2, 3, 4 బి) 3, 4
    సి) 3 మాత్రమే డి) 1, 2
13. రైల్వేస్టాఫ్ కాలేజీ ఎక్కడ ఉంది?
    ఎ) ఢిల్లీ బి) ముంబై
    సి) లక్నో డి) వడోదరా
14. భారతీయ రైల్వేల పరిశోధన అభివృద్ధి కార్యకలాపాలను నిర్వహించే రీసెర్చ్ డవలప్‌మెంట్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (RDSO) ఎక్కడ స్థాపించారు?
    ఎ) లక్నో బి) హైద్రాబాద్
    సి) కోల్‌కతా డి) హాజీపూర్
15. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ ఎక్కడ ఉంది?
    ఎ) గ్వాలియర్ బి) పాటియాలా
    సి) బెంగళూరు డి) జైపూర్
16. ప్రతిపాదనలో ఉన్న ఏ రైలు మార్గం ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతుంది?
    ఎ) ఆదిలాబాద్– నిర్మల్
    బి) కరీంనగర్–మహదేవ్‌పూర్
    సి) వరంగల్–ఏటూరునాగారం
    డి) భద్రాచలం రోడ్–రాజమండ్రి
17. భారతదేశంలో నౌకాయానానికి వీలైన కాలువల పొడవు ఏ రాష్ట్రంలో అత్యధికంగా ఉంది?
    ఎ) పశ్చిమ బెంగాల్ బి) ఆంధ్రప్రదేశ్
    సి) కేరళ డి) ఉత్తరప్రదేశ్
18. నౌకయానానికి వీలైన జలమార్గాల పొడవు అత్యధికంగా ఉన్నరాష్ట్రం?
    ఎ) పశ్చిమ బెంగాల్ బి) ఆంధ్రప్రదేశ్
    సి) కేరళ డి) ఉత్తరప్రదేశ్
19. బ్రహ్మపుత్ర నదికి సంబంధించిన ఏ మార్గాన్ని జాతీయ జలమార్గంగా గుర్తించారు?
    ఎ) గౌహతి–ధుబ్రి బి) సయాడియా–ధుబ్రి
    సి) పాసీఘాట్–గౌహతి డి) దిబ్రూగఢ్ –ధుబ్రి
20. ఆంధ్రప్రదేశ్‌లో ఏ జల మార్గాన్ని జాతీయ జలమార్గంగా అభివృద్ధి చేస్తున్నారు?

ఎ) బాసర-భద్రాచలం బి) భద్రాచలం- రాజమండ్రి
సి) చర్ల-రాజమండ్రి డి) రాజమండ్రి-అంతర్వేది పాలెం

21.కేరళలో జాతీయ జలమార్గంగా గుర్తించిన తూర్పుతీర కాలువ ఏ ప్రాంతాలను కలుపుతోంది?

ఎ) కొచ్చిన్-కొల్లం బి) కొచ్చిన్- తిరువనంతపురం
సి) కొచ్చిన్-పాలఘాట్ డి) కొల్లం-కొల్హపూర్

22.జాతీయ జల మార్గంగా గుర్తించిన చంపకార కాలువ ఏ రాష్ట్రంలో ఉంది?

ఎ) తమిళనాడు బి) పశ్చిమబెంగాల్
సి) అసోం డి) కేరళ

23.స్వాతంత్ర్యానంతరం కరాచీకి ప్రత్యామ్నాయంగా ఏ రేవు పట్టణాన్ని అభివృద్ధి చేశారు?

ఎ) సూరత్ బి) కాండ్లా
సి) మర్మగావ్ డి) నావాషేవా

24.సేతు సముద్రం కాలువ ఎందుకు వివాదస్పదమైంది?

ఎ) ఇది ఆడమ్స్ బ్రిడ్జ్ గుండా వెళ్లటం వల్ల
బి) శ్రీలంక ప్రభుత్వ అభ్యంతరం
సి) మన్నార్ సింధుశాఖ పర్యావరణ కాలుష్యం
డి) పైవన్నీ

25.ప్రతిపాదిత సేతుసముద్రం కాలువ ప్రధాన ప్రయోజనం?

ఎ) భారత్, శ్రీలంకల మధ్య వాణిజ్యాభివృద్ధి
బి) భారత తూర్పు-పశ్చిమ తీరాల మధ్య నౌకాయాన దూరాన్ని తగ్గించటం
సి) చెన్నై-తూటికార్న్‌ల మధ్య పెద్ద ఓడల రవాణా
డి) పైవన్నీ

26.భారతదేశంలో అత్యుత్తమ సహజ సిద్ధ రేవు పట్టణం?

ఎ) జేఎన్‌పీటీ బి) హాల్దియా
సి) కాండ్లా డి) విశాఖపట్నం

సమాధానాలు

1	డి	2	ఎ	3	డి	4	సి
5	సి	6	ఎ	7	బి	8	సి
9	బి	10	సి	11	సి	12	బి
13	డి	14	ఎ	15	ఎ	16	డి
17	బి	18	డి	19	బి	20	సి
21	డి	22	డి	23	బి	24	ఎ
25	బి	26	డి				

భారతదేశం.. రేవు పట్టణాలు

అంతర్జాతీయ వాణిజ్యంలో రేవు పట్టణాలది కీలక పాత్ర. తీర ప్రాంత వాణిజ్యంలోనూ ఇవి ప్రధానపాత్ర పోషిస్తాయి. అవి వాటి హింటర్‌లాండ్ (నౌకాశయంతో సంబంధం గల ప్రాంతం) ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయి. భారత్‌లో 7517 కిలోమీటర్ల తీరరేఖ వెంబడి 12 ప్రధాన రేవు పట్టణాలు... 200 చిన్న, మధ్యతరహా రేవు పట్టణాలు ఉన్నాయి!!

2006-07లో మొత్తం రేవు పట్టణాలన్నీ కలిపి 650 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేశాయి. ఇందులో 75 శాతం రవాణా కేవలం 12 ప్రధాన రేవు పట్టణాల నుంచే జరిగింది. వస్తువుల పరంగా గత ఆరేళ్ల నుంచి విశాఖపట్నం రేవు పట్టణం ప్రథమ స్థానంలో ఉంది.

ప్రధాన రేవు పట్టణాలు:

1) కలకత్తా-హాల్దియా 2) ముంబయి
3) జెఎన్‌పీటీ(నావసేన) 4) చెన్నై
5) ఎన్నూరు 6) పారదీప్
7) విశాఖపట్నం 8) కాండ్లా
9) తుటికార్న్ 10) కొచ్చిన్
11) మార్మగావ్ 12) న్యూ మంగళూరు

కాండ్లా:

ఇది గుజరాత్‌లోని కచ్ సింధుశాఖ తీరంలో భుజ్‌కు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న సహజసిద్ధ రేవు పట్టణం. ఇది వేలా తరంగ రేవు పట్టణం. స్వాతంత్ర్యం వచ్చాక దీన్ని అభివృద్ధి చేశారు. దేశ విభజనలో కరాచీ రేవు పట్టణం పాకిస్తా న్‌కు వెళ్లడంతో.. భారత ప్రభుత్వం కాండ్లా రేవు పట్టణాన్ని అభివృద్ధి పరిచింది. ఈ రేపు పట్టణం హింటర్‌లాండ్ పశ్చిమ, వాయువ్య భారతదేశంలోకి విస్తరించింది. ఇది ప్రధానంగా దిగుమతి రేవు పట్టణం. పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువులు, గంధకం, ఫాస్ఫేట్ ప్రధాన దిగుమతులు. పత్తి, తేయాకు, ఆహారధాన్యాలు ముఖ్య ఎగుమతులు.

ముంబయి:

ఇది పశ్చిమ తీరంలోని అతిపెద్ద రేవు పట్టణం. స్వాతంత్ర్యానికి పూర్వమే ఈ రేవు పట్టణం అభివృద్ధి చెందింది. సూయజ్ కాలువ ప్రారంభం ఈ రేవు పట్టణం అభివృద్ధికి దోహదం చేసింది. దీనిని భారతదేశ ముఖద్వారంగా వ్యవహరించేవారు. ఇది కూడా సహజసిద్ధ రేవు పట్టణం. దీని హింటర్‌లాండ్ మహారాష్ట్ర, గుజరాత్, తూర్పు రాజస్థాన్, కర్ణాటకలలో విస్తరించి ఉంది. పత్తి, యంత్ర పరికరాలు ప్రధాన ఎగుమతులు. ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులు, కాగితం ప్రధాన దిగుమతులు. ముంబయి రేవు పట్టణంలో రద్దీ అధికం కావడంతో.. ఒత్తిడి తగ్గించేందుకు 1989లో ముంబయి రేవు పట్టణానికి 15 కిలోమీటర్ల దక్షిణాన నావసేవా వద్ద జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్(జెఎన్‌పీటీ) అభివృద్ధి చేశారు. ఇది అత్యాధునిక సౌకర్యాలను కలిగి ఉంది. గోవా తీరంలో జువారీ నది ముఖద్వారం వద్ద మార్మగావ్ రేవు పట్టణం నెలకొంది. ఇది కూడా సహజసిద్ధ రేవు పట్టణమే.

ఇక్కడ నుంచి ప్రధానంగా ముడి ఇనుము ఎగుమతి అవుతోంది. మాంగనీసు, ఉప్పు, జీడిపప్పు ఇతర ఎగుమతులు. పెట్రోలియం ఉత్పత్తులు ప్రధాన దిగుమతులు. కొంకణ్ రైలు మార్గాన్ని నిర్మించడంతో ఈ రేవు పట్టణం ప్రాధాన్యత బాగా పెరిగింది.

సహజ రేవు విశాఖ:

మంగళూరు రేవుకు ఉత్తరంగా 10 కిలోమీటర్ల దూరంలో న్యూమంగళూరు రేవు పట్టణాన్ని అభివృద్ధి చేశారు. ఇది గురుపూర్ నదీ ముఖద్వారానికి సమీపంలో ఉంది. కేరళ తీరంలో వెంబనాడ్ సరస్సు ముఖద్వారం వద్ద కొచ్చిన్ రేవు పట్టణం ఉంది. సూయజ్ కాలువ-కొలంబో అంతర్జాతీయ సముద్ర వాణిజ్య మార్గానికి సమీపంలో ఉండటం వల్ల కొచ్చిన్ రేవు పట్టణం బాగా అభివృద్ధి చెందింది. కొబ్బరిపీచు, కొబ్బరి కాయలు, తేయాకు, కాఫీ, జీడిపప్పు, చేపలు ప్రధాన ఎగుమతులు. పెట్రోలియం ఉత్పత్తులు, నూనె ఉత్పత్తులు, ఎరువులు, రసాయనాలు ప్రధాన దిగుమతులు. తమిళనాడు తీరంలోని తుటికార్న్ కృత్రిమ లోతైన రేవు పట్టణం. జాతీయ రహదారులు, బ్రాడ్‌గేజ్ రైలు మార్గాల ద్వారా ఈ రేవు పట్టణం అంతర్భాగాలతో పటిష్టంగా అనుసంధానించారు. తుటికార్న్‌లో ఆధునిక కంటెయినర్, కంప్రెస్‌డ్ నేచురల్ గ్యాస్ టెర్మినల్‌లను నిర్మించారు. చెన్నై రేవు పట్టణం హింటర్‌లాండ్ దక్షిణ భారతదేశమంతటా విస్తరిస్తుంది.ఈ రేవు పట్టణం నుంచి ప్రధానంగా పెట్రోలియం ఉత్పత్తులు, బొగ్గు, నూనె ఉత్పత్తులు, యంత్ర పరికరాలు దిగుమతి అవుతున్నాయి. అభ్రకం, పొగాకు, తోళ్లు, పసుపు ప్రధాన ఎగుమతులు. చెన్నై రేవు పట్టణంపై ఒత్తిడిని తగ్గించడానికి సమీపంలోని ఎన్నూర్ రేవు పట్టణాన్ని ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేశారు.

తూర్పు తీరంలోని ఏకైక సహజసిద్ధ రేవు పట్టణం విశాఖపట్నం. యారాడ కొండ చరియ బంగాళాఖాతంలోకి చొచ్చుకొని పోవడం వల్ల ఈ సహజసిద్ధ రేవు పట్టణం ఏర్పడింది. ఈ రేవు పట్టణం హింటర్‌లాండ్ ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల్లోకి విస్తరించింది. బైలడిల్లా గనులలో ఉత్పత్తి అయిన ఇనుప ఖనిజం ఈ రేవు పట్టణం నుంచే జపాన్‌కు ఎగుమతి అవుతోంది.

పారదీప్.. లోతైన రేవు పట్టణం:

ఒరిస్సా తీరంలో కటక్‌కు సమీపంలోని పారదీప్.. దేశంలోకెల్లా లోతైన రేవు పట్టణం. ఇది ప్రధానంగా ఎగుమతి రేవు పట్టణం. ముఖ్యంగా ఒరిస్సాలో ఉత్పత్తి అవుతున్న ఇనుప ఖనిజం ఇక్కడి నుంచి ఎగుమతి అవుతుంది. హుగ్లీ నది ముఖద్వారం నుంచి 148 కిలోమీటర్ల దూరం

లో కలకత్తా నదీ రేవు పట్టణం ఉంది. దీని పృష్టభూమి తూర్పు, ఈశాన్య భారతదేశమంతా విస్తరించి ఉంది. విశాఖపట్నం, పారదీప్ రేవు పట్టణాలు అభివృద్ధి చెందిన తర్వాత కలకత్తా రేవు పట్టణం ప్రాధాన్యం తగ్గిపోయింది. పూడిక వల్ల కూడా రేవు పట్టణం సామర్థ్యం పడిపోయింది. 1978లో దీనికి 90కిలోమీటర్ల దిగువన ఉన్న హల్దియా రేవు పట్టణాన్ని అభివృద్ధి చేశారు. తేయాకు, అబ్రకం, తోళ్లు ముఖ్య ఎగు మతులు. ప్రధాన రేవు పట్టణాలను కేంద్ర ప్రభుత్వం నేరుగా పోర్టు ట్రస్టుల ద్వారా నిర్వహిస్తుంది. చిన్న, మధ్యతరహా పోర్టుల నిర్వహణ బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలది.

అతిపెద్ద కంటెయినర్ రేవు పట్టణం:

ప్రధాన రేవు పట్టణాల ద్వారా రవాణా అయ్యే వస్తువుల పరిమాణం పరంగా.. పెట్రోలియం ఉత్పత్తులు (142 మిలియన్ టన్నులు).. ఇనుప ఖనిజం (79 మిలియన్ టన్నులు).. కంటెయినర్ కార్గో (62 మిలియన్ టన్నులు)..బొగ్గు (59 మిలియన్ టన్నులు) ముఖ్యమైనవి. ప్రపంచంలో ప్రస్తుతం సముద్ర రవాణా 50 శాతం కంటెయినర్ కార్గో రూపంలో జరుగుతుంది. భారత్‌లో జేఎన్‌పీటీ(నావసేవా) అతిపెద్ద కంటెయినర్ రేవు పట్టణం. మన దేశంలో కంటెయినర్ కార్గో వృద్ధి రేటు సాలీనా సుమారు 13.9 శాతం. మనదేశంలోని రేవు పట్టణాలలో ఓడలు ప్రవేశించి, వెనుతిరగడానికి పట్టే సగటు వ్యవధి 3.6 రోజులు. అయితే, ఇది హాంకాంగ్ రేవు పట్టణానికి 10 గంటలు మాత్రమే. అందువల్ల మన రేవు పట్టణాలలో ఇరుకు ఎక్కువ. సామర్థ్యం తక్కువ. రేవు పట్టణంలో ఆధునిక సౌకర్యాలు లేకపోవడం, పృష్టభూమిలో రేవు పట్టణం సమర్థ ంతంగా అనుసంధానించకపోవడం ఇందుకు కారణాలుగా చెప్పుకోవచ్చు. వీటిని దృష్టిలో పెట్టుకొని, ఎన్‌హెచ్‌డీపీలో భాగంగా రేవు పట్టణాలను పృష్టభూమితో అనుసంధానిస్తూ... జాతీయ రహదారులను అభివృద్ధి పరుస్తున్నారు. రేవు పట్టణాల అభివృద్ధిలో ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్స హిస్తోంది.

మనరాష్ట్రంలో విశాఖపట్నం సమీపంలోని గంగ వరం.. నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం.. మచిలీపట్నం రేవు పట్టణాలను ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారు!!

- కాండ్ల (గుజరాత్) – దిగుమతి రేవు పట్టణం
- ముంబయి ఓడరేవును భారత దేశ ముఖద్వారం అంటారు
- టుటి కార్న్ – తమిళనాడు
- పారదీప్ – ఒరిస్సా
- అతిపెద్ద కంటయినర్ రేవు పట్టణం–జేఎన్‌పీటీ